# యేసు పౌలు కళ్ళు తెరిచాడు

## సువార్త సేవ విషయంలో పౌలు యొక్క దర్శనం గూర్చి పిల్లలకు బోధించండి.



**ప్రార్థన:** "ప్రియమైన ప్రభువా, అన్ని జనాంగాలకు సువార్త నందించాలని పౌలుకు నీవు దర్శనమనుగ్రహించావు. దయచేసి మాకు కూడ ఆ దర్శనమివ్వు మేంకూడ ప్రతి ఒక్కరికి యేసును గూర్చి చెప్పాలనుకొంటున్నాము."

క్రింద ఇవ్వబడిన వాటినుండి పిల్లల కొరకు ఏదైనా అభ్యాస కార్యక్రమాన్ని ఎన్నుకొండి.

**అ॥కా. 22:1-22** నుండి చదివిగానీ లేదా చూడకుండాగాని, సౌలు యేసునేవిధంగా కలుసుకొన్నాడో తెలిపే కథను చెప్పండి. ఇతర ప్రాంతాలలోని ప్రజలకు యేసును గూర్చి చెప్పడానికి దేవుడు సౌలునేవిధంగా పంపించాడో ఇది వివరిస్తుంది.

**కథ చెప్పిన తర్వాత** క్రింది ప్రశ్నలడగండి. విశ్వాసులను జవాబివ్వమనండి. *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది.)*

1. పౌలు మాట్లాడుతుండగా ప్రజలెందుకు నిశ్శబ్దమయ్యారు *(సౌలు యేసునందు విశ్వాసముంచిన తర్వాత అతని పేరు పౌలుగా మార్చబడింది) (2వ వచనం చూడండి. అతడు వారి భాషలో మట్లాడాడు.)*
2. యేసును కలుసుకోకముందు యేసు విశ్వాసుల పట్ల సౌలు ఎలా ప్రవర్తించాడు *(5వ వచనం)*
3. సౌలుకు అంధత్వం కలగడానికి కారణమేమి? *(11వ వచనం)*
4. అననీయ ద్వారా దేవుడు సౌలుకు ఏ ఆదేశాలనిచ్చాడు? *(15&16వ వచనాలు)*
5. దేవుడు పౌలును ఎక్కడికి పంపించాడు *(21వ వచనం)*
6. పౌలుకు సువార్తనందించే విషయమై కలిగిన దర్శనం గూర్చి యూదులేమనుకున్నారు? *(22వ వచనం)*

**కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి.**

- ఆరాధన యొక్క ముఖ్యనాయకునితో కలిసి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- నాటికను తయారు చేయడానికి పిల్లలతో మీ సమయం వెచ్చించండి.
- కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరం లేదు.
- చిన్నపిల్లలు సిద్ధపడడానికి పెద్ద పిల్లలు సహాయపడేలా చూడండి.
- **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు** : కథను సంక్షిప్తంగా చెప్పాలి. పిల్లలు ఎప్పుడు ఏం చేయాలో, ఏం చెప్పాలో గుర్తుచేయాలి.

  **సౌలు** (ఆ తర్వాత పౌలుగా మారినవాడు)

  **యేసు స్వరం**

  **అననీయ**

- **చిన్న పిల్లలు** ధరించాల్సిన పాత్రలు

  **సౌలు స్నేహితులు**

  **యూదా మతపెద్దలు**

  **యెరూషలేంలోని యూదా ప్రజలు**

## సౌలు పరివర్తన – నాటిక – మొదటి భాగం (అ॥కా. 9:1–11)

**కథకుడు :** కథలోని మొదటి భాగం చెప్పాలి. (1–11 వచనాలు) తర్వాత "పౌలేమంటున్నాడో వినండి" అని చెప్పాలి.

**పౌలు :** మత నాయకులతో "మీరు అధికారంలో ఉన్న మతనాయకులు. దమస్కులో ఉన్న యేసు విశ్వాసులను బంధించడానికి కావల్సిన అధికార పత్రాలనివ్వండి. నేను వారిని పట్టుకోవాలని దేవుడు కోరుతున్నాడు"!

**సౌలు మరియు అతని తోటివారు :** ముందుకు నడుస్తారు. హఠాత్తుగా సౌలు తన కళ్ళను చేతులతో కప్పుకొని గట్టిగా అరిచి పడిపోతాడు.

**యేసు స్వరం :** (గట్టిగా) "సౌలా, నీవు హింసిస్తున్న యేసును నేను.

**తోటివారు :** సౌలుతో ఉన్నవారు అతన్ని లేవనెత్తి నెమ్మదిగా నడిపించుకొని వెళ్తారు. "ఆ గొప్ప వెలుగు అతన్ని గుడ్డివాన్ని చేసింది" అంటారు.

## నాటిక, రెండవ భాగం (అ॥కా 9:12–21)

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పి "అననీయ ఏమంటున్నడో విందామా" అనాలి.

**అననీయ :** "సౌలు! నీ కొరకు ప్రార్థించమని దేవుడు నన్ను పంపించాడు. నీవు తిరిగి చూపు పొందు. నీవు అన్యజనుల మధ్య సాక్షిగా ఉంటావు లే! లేచి బాప్తీస్మం పొందు."

**సౌలు :** అరే! నేనిప్పుడు చూడ గలుగుతున్నాను. నా శారీరక నేత్రాలు మరియు ఆత్మీయ నేత్రాలు తెరుచుకొన్నాయి. యేసును గూర్చిన సువార్తను నేను అందరికీ చాటించాలని దేవుడు కోరుతున్నాడని నా కర్థమయ్యింది.

**యూదుల గుంపు :** కోపంగా "ఈ ద్రోహిని వెళ్ళగొట్టండి". అతడు మన శత్రువులైన అన్యజనులకు సహాయం చేయాలనుకొంటున్నాడు."

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్తాడు. ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే, ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారినడగవచ్చు.

**చర్చ :** తాను తిరస్కరించబడినా కూడ అందరికీ యేసును గూర్చిన సువార్తను ప్రకటించాలన్న తన దర్శనానికి పౌలు ఏవిధంగా లోబడ్డాడో, చివరి వరకు ఎలా కట్టుబడి ఉన్నాడో చర్చించండి. "మనం దేవునికి లోబడకుండా మన చుట్టూ ఉన్న ప్రజలు ఎలా మనలనాటంకపరుస్తారు? అని పిల్లల నడగండి. పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి.



ఒక **గ్లోబ్ పటాన్ని చిత్రించండి.** పిల్లలు దాన్ని చూస్తూ తాము కూడ గీయాలి. వాటిని ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, దేవుడు లోకంలో ఉన్న వారందరినీ ప్రేమిస్తున్నాడని అది వివరిస్తుందని చెప్పాలి.

యేసు నెరుగని వారి దగ్గరికి దేవుడు సౌలు నేవిధంగా పంపించాడో అదే విధంగా ఇంకా యేసునెరుగని వివిధ ప్రజల దగ్గరికి మనలను కూడా పంపిస్తాడని **వివరించండి.**

- పరిశుద్ధాత్ముడు ఏవిధంగా పౌలు కళ్ళు తెరిచాడో అదే విధంగా ఇతరుల అవసరాలను చూడగలిగేలా మన కన్నులను కూడ తెరుస్తాడు.
- సౌలు కిచ్చినట్టుగా మనకు కూడ ఇతర ప్రాంతాలలో సంఘాలను స్థాపించే దర్శనమిస్తాడు.

అ.కా. 1:8 **కంఠస్థం చేయండి.**

ప్రజలందరికీ సువార్తనందించడానికి ఎవరినైతే దేవుడు పంపించాలనుకొంటున్నాడో వారికి అ.కా. 1:8లో అన్వయించదగిన నాలుగు ప్రదేశాలున్నాయని వివరించండి.

పిల్లలు ఆ నాలుగు ప్రదేశాలకు ఉదాహరణ లివ్వాలి.

1. *యెరూషలేం:* మనం నివసించే ప్రదేశం – ప్రజలు
2. *యూదయ:* మన చుట్టు పక్కల ప్రదేశాలు – ప్రజలు
3. *సమరయ:* మన చుట్టు పక్కలనే ఉన్నా, భిన్న సంస్కృతికి చెందిన ప్రజలు
4. *భూదిగంతములు:* దూర ప్రదేశాలు–ప్రజలు

**కవిత :** ముగ్గురు పిల్లలు సామెతలు 3:13–15 లోని వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్కటి చెప్పాలి.

ఈ వారపు మూలాంశం ఆధారంగా పెద్దపిల్లలు కవితలు, పాటలు లేదా నాటికలు వ్రాయాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net